# అతని కోసమే నేను

సూరేపల్లి విజయ



**అతనితో నాకు ముప్పయేళ్ళ అనుబంధం వుంది. నా మనసులో, నా శరీరంలో నా అణువణువులో అత నున్నాడు. అతను నా మిత్రుడు. అతను నా సహచరుడు. అతను నా ప్రియ వల్లభుడు. అతను కట్టిన తాళి ముప్పయేళ్ళుగా మా అన్యోన్య దాం పత్య కుసుమంగా పరిమళాలను వెద జల్లుతునే వుంది.**

నేను ఎప్పుడు 'నేను'ని కాదు. అతనిలోని నేనుగా వుండటానికే ఇష్టపడతాను.

ఈ ప్రపంచంలో నేను నీకు తప్ప ఎవరికీ అర్థం కానురా అనేవాడు. అలా అన్నప్పుడు అతని కంటిలోని చెమ్మ నేనెలా మరువగలను.

ముప్పయేళ్ళ వైవాహిక జీవితంలో ముప్ప యేళ్ళ దాంపత్యంలో ఎప్పుడు అతను పరు షంగా మాట్లాడలేదు. అది అతనికి జన్మతః వచ్చిన సంస్కారం.

అతని మాటని నేను గౌరవించాను. నా మాటను అతను గౌరవించాడు.

ఈ ప్రపంచంలో అతనికి బంధువులు, స్నేహితులు, హితులు, సన్నిహితులు ఎవరూ లేరు. అన్నీ నేనే. నేనే అన్ని.

ప్రతి మనిషిలోనూ ఏదో ఓ బలహీనత వుంటుంది. కథల్లోను, సినిమాల్లోను కథా నాయకుడు ధీరోదాత్తుడై వుంటాడు. సకల గుణాభిరాముడై మెరిసిపోతాడు.

కానీ, అతను మాత్రం ఈ విషయంలో నవ్వుతూ నిర్మొహమాటంగా చెప్పేవాడు. నాకు కొన్ని బలహీనతలున్నాయి.

అతని మొదటి బలహీనత నేను.

అతని చివరి బలహీనత కూడా నేనేనట.

జీవన పోరాటం అతని దృష్టిలో అవసరం వరకే కానీ, విలాసంగా గడుపుతూ అశాంతితో, అవిశ్రాంతంగా పోరాడ్డం కోసం కాదని అతని అభిప్రాయం.

అతను నాకెప్పుడూ ఫజిల్‌లా కనిపించే వాడు. అతనో ప్రహేళిక. బ్యాంకులో పనిచేసే అతను బాంకుకు వెళ్లడం... తిరిగి ఇంటికి రావడం...ఆ తర్వాత బ్యాంకింగ్‌కు సంబం ధించిన పుస్తకాలు చదువుతూ కూచోవడం...

అతను జీనియస్... ప్రైవేట్ ఫైనాన్స్ కంపె నీలు అతని సలహాలకోసం సంప్రదించేవి. పార్ట్ టైం జాబ్‌గా ఫైనాన్షియల్ కంపెనీల బాధ్యత తీసుకోమని చెప్పేవాళ్ళు.

అయినా అతను తన ప్రిన్సిపుల్స్ వదులు కోడు. నాకొచ్చే ఈ డబ్బు, నాకు నా కుటుంబా నికి సరిపోతుంది. అంతకన్నా అత్యాశ నాకు లేదు. అని స్పష్టంగా చెప్పేవాడు.

చాలా మంది నన్ను సంప్రదించేవాళ్ళు. మీరైనా చెప్పండి.. అని.. అతను వినే రకం కాదు. తన నమ్మకాన్ని ఎప్పుడు అమ్ముకోడు.

అతని నమ్మకాన్ని నేనెప్పుడు గౌరవిస్తాను. ఎంతటి విలువైన వస్తువు తన కాళ్ళ దగ్గరకు వచ్చి పడినా అది తనది కాదు అని సూటిగా వెళ్ళిపోయే మనిషి. ఏ ప్రలోభాలకు లొంగని మనిషి. తను నమ్మిన నిజాయితీకి ఎప్పుడూ కట్టుబడే మనిషి.

అతని నిజాయితీని, అతని స్థితప్రజ్ఞతను నేనెప్పుడూ గౌరవిస్తాను.

అతను బాధ్యతలను ప్రేమిస్తాడు. ఆ ప్రేమే అతనికి ఆర్థికపరమైన ఇబ్బందులను సృష్టించినా అతను ఆ ప్రయత్నంలో లెక్కచేయడు.

నా తమ్ముళ్ళ, చెల్లెళ్ళ కష్టసుఖాలు చూశాడు. ఆర్థికంగా సాయపడ్డాడు.

తన తల్లిదండ్రుల ఆస్తి పంచుకోకపోయినా బాధ్యతలను తనమీద వేసుకున్నాడు. ఆ నేపథ్యంలో తన తమ్ముణ్ణి చదివించాడు. చెల్లెళ్ళ పెళ్ళిళ్ళు చేశాడు. ఆ ప్రయత్నంలో ఎన్ని కష్టాలు.. ఎన్ని కడగండ్లు.

నా మరిది నన్ను వదినమ్మా అని పిలిచాడు. ఆ తర్వాత అమ్మలాంటిదానివని వదినమ్మలోని వదినను వదిలేసి అమ్మా అని పిలిచాడు. మీ రుణం ఎలా తీర్చుకోను అంటూ ఉత్తరాలు రాసేవాడు.

ఉద్యోగంలో చేరిన రాజు... తొలి జీతం అందుకున్న రోజు... ఆ డబ్బు మా చేతిలో పెడుతూ మేమే తమ అమ్మా నాన్నలం అన్నాడు.

ఆ రోజులు గతించాయి. ఆ ప్రేమలు సన్నగిల్లాయి. ఆర్థిక సంబంధాలతో పెరిగిన ఆ అనుబంధాలు, మానవ సంబంధాలను నిర్దాక్షిణ్యంగా అణగదొక్కాయి.

అతని తల్లిదండ్రులు మాకు ఆపదలో ఆనందంలో అండగా నిలుస్తారనుకున్నాను. కానీ వాళ్ళకు కూతుళ్ళే ప్రపంచం. మాతో అవసరం తీరిపోయింది. మంచి హోదా డబ్బు వున్న చిన్న కొడుకు అవసరం ఇప్పుడు వాళ్ళకుంది. ఆ చిన్న కొడుకుకు పునాది పెద్ద కొడుకే అన్న నగ్న సత్యాన్ని సైతం విస్మరించారు. అతని కష్టసుఖాలు తన తల్లిదండ్రులే పట్టించుకోకుండా, వాళ్ళ అవసరానికి అనుగుణంగా వుండే సరికి అతనికి మనుషుల మీదే విరక్తి కలిగింది. అతని మనసుకు తీరని గాయం తగిలింది. అప్పట్నుంచి తల్లిదండ్రుల దగ్గరకు తమ్ముడి దగ్గరకు వెళ్ళటం మానుకున్నాడు. అన్నిటికీ అతీతంగా వుండటం నేర్చుకున్నాడు. మాతో అవసరం తీరాక నా అనుకున్న వాళ్ళంత మానుండి నిష్క్రమించారు.

అతని మౌనంలో వున్న బాధ నాకు మాత్రమే తెలుసు. అతనికి నేనే ఓదార్పునయ్యాను.

అతని ప్రపంచంలో నేను, నా ప్రపంచంలో అతను.

మామధ్య ఓ చిన్న ప్రాణి వూపిరిపోసుకుంటోందని తెలిసినప్పుడు అతనికి కలిగిన సంతోషం ఇంకా నా కళ్ళముందే కదలాడుతూనేవుంది.

మనదైన చిన్న ప్రపంచానికి మరో ప్రాణి వస్తుందని ఆ ప్రాణి నిన్ను అమ్మా అని నన్ను నాన్నా అని పిలుస్తుంది అంటూ చిన్న పిల్లాడిలా సంతోషపడ్డాడు.

అతని మొహంలో అలాంటి ఆనందాలను అరుదుగా చూస్తుంటాను.

ఆనందం అర్ణవం అవ్వడమంటే ఏమిటో అర్థమైంది. అందమైన పాప అచ్చు ఆయన పోలికలను పుణికి పుచ్చుకుంది. ఆ పాపను అల్లారు ముద్దుగా చేతుల్లోకి తీసుకున్నాడు.

కాలానికి ఆగే గుణం లేదు. ఆగాలన్న ఆలోచన లేదు. ముందుకు వెళ్ళడమే దాని నైజం. ఆ కాలంతో పాటు మేము ప్రయాణించాం.

ముచ్చటగా రెండోసారి బాబు.

ఓ పాప.. ఓ బాబు.. మాదైన చిన్న కుటుంబం. మా ప్రపంచంలో రెండు ప్రాణులు.

ఆయన జీతమే తన ఆదాయంగా బ్రతుకుతారు. సంపాదన పెంచుకోవడానికి ఏ


## ప్రియదత్త పాఠకులకు ఉచిత వైద్యసదుపాయం

# ఉచిత స్పైన్ ట్యూమర్ ఆపరేషన్లు

ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య మహాసభ, మహిళా విభాగంవారి సహకారంతో ప్రముఖ వైద్యులు డా॥ మద్దుల సత్యనారాయణగారు ఎం.బి.బి.ఎస్., ఎం.ఎస్., ఎం.పి.హెచ్. (న్యూరో సర్జన్) రామకృష్ణా నర్సింగ్‌హోం, పి.టి. ఎక్స్‌టెన్షన్ దావణగిరి (కర్నాటక) ఉచితంగా స్పైన్ ట్యూమర్ ఆపరేషన్ నిర్వహించగలరు. ప్రియదత్త పాఠకులు ఎవరైనా కుల, మత, వర్గరహితంగా ఈ సదవకాశం వినియోగించుకోవచ్చును. మందులు ఉచితంగా అందజేస్తారు.

వివరాలకు డా॥ ఎం.సత్యనారాయణ, ఫోన్ నెం.234386 (దావణగిరి)కు ఫోన్ చెయ్యండి. కింద ఇచ్చిన కూపన్ తీసుకుని వెళ్ళి ఈ సహకారం పొందవచ్చు.

మరిన్ని వివరాలకు శ్రీమతి కె.రత్నావతి, రాజమండ్రి 0883-2465583 కి ఫోన్ చెయ్యండి.

-ఎడిటర్

### ప్రియదత్త ఉచిత స్పైన్ ట్యూమర్ ఆపరేషన్ కూపన్

సంచిక తేదీ : 31-03-2004

పేరు:........................................................................

వయస్సు : ........... స్త్రీ / పు ........... వృత్తి : ..........................

చిరునామా : ..................................................................

.................................................................................

..........................................పిన్‌కోడ్ : ..........................

ఈ కూపన్ గలవారు సంవత్సరంలోగా
ఎప్పుడైనా ఉచిత ఆపరేషన్‌కు అర్హులు



మార్గాన్ని అన్వేషించరు. తనకు వచ్చిన జీతం తీసుకువచ్చి నా చేతికి ఇవ్వడం వరకే ఆయన బాధ్యత.

నేను ఈ ఇంటి బాధ్యతలను చూడలేను. బ్యాంకులో ఆర్థిక లావాదేవీలు చిటికెలో సరిచేయగలను. ఇంటికి సంబంధించిన లెక్కలు గాని, పిల్లలకు సంబంధించిన పనులు గాని, అసలు ఇంటికి సంబంధించిన ఏ పనులుగాని నాకు చిక్కులుగా విసుగ్గా కని పిస్తాయి అనేవారు నవ్వుతూ. ఆయనకు వచ్చే జీతంతో ఈ కుటుంబం ఓ మాదిరిగా గడుస్తూ వుండేది.

పిల్లలు పెరుగుతున్నారు.

వాళ్ళకు స్కూల్ చదువులు. ఆ తర్వాత కాలేజీ చదువులు. వాళ్ళ కనీస అవసరాలు. ఇవన్నీ మా బాధ్యతలో ఒక భాగం.

మా బాధ్యతను మేము నెరవేర్చాలి. అందుకోసం శ్రమపడాలి. తన సంపాదన కోసం మరీ మార్గం అన్వేషించే తత్వం కాదు కనుక వున్నదాంట్లోనే సర్దుకోవాలి.

అందుకే అతి పొదుపుగా, అతి కష్టంగా ఒక్కో ఇటుకతో ఇల్లు నిర్మించుకున్నట్టుగా ఒక్కో కష్టంతో సమస్యలను అధిగమిస్తూ వచ్చాం.

డబ్బు విలువ నాకు బాగా తెలిసి వచ్చింది. అందరికోసం ఖర్చు పెట్టిన మేము మా కుటుంబం కోసం ఆచి తూచి ఖర్చు చేయాల్సి వచ్చింది. నాకు తెలిసి ఆయనకు రెండు మూడు జతలకన్నా ఎక్కువ వుండేవి కావు. అవే ఎంతో నీట్‌గా ఎప్పుడూ కొత్తవాటిలాగా వుంచుకునేవారు.

నేను నా పెళ్ళినాటి చీర కూడా ఎంతో జాగ్రత్తగా వుంచుకునే దాన్ని. అందరితో పోటీ పడుతున్నట్టుగా బయటి ప్రపంచానికి ఎన్నో చీరలున్నట్టు భ్రమింపచేసేదాన్ని. ఎప్పుడూ కొన్న చీరలైనా ఎంతో జాగ్రత్తగా వాడుకునే దాన్ని.

మా మేలి ముసుగులాంటి జీవితం ఎవరికి తెలియకుండ జాగ్రత్తపడ్డం.

మరో జత కుట్టించుకోండి అంటే ఇప్పుడు అంత అవసరమేముంది? వున్నవి చాలు అనేవారు నవ్వుతూ.

ఆ నవ్వులో ఎన్ని అర్థాలో...

ఆయన నవ్వును నా భాషలోకి తర్జుమా చేసుకుంటే ఆయనలోని వేదన శేషంగా మిగిలి ఒక్కోసారి నాకు శోకాన్ని కలిగించేది.

తన కట్‌పీస్‌లో బట్టలు తీసుకొని తన తమ్ముడికి గ్వాలియర్, రేమాండ్స్‌లో బట్టలు తీసుకున్న విషయం గుర్తొచ్చి నా మనసును కలిచి వేసేది.

తను చేసేపని త్యాగం.. అని ఎప్పుడు తను ఫీలవ్వలేదు. బాధ్యతగా మాత్రమే భావించారు.

నాకు మాత్రం తనకు మాలిన ధర్మం పనికి రాదని అనుభవంలోకి వచ్చింది.

నేను నీకు ఏవిధంగానూ సాయపడలేక పోతున్నాను. అందరు భార్యలను మల్లెపూవు లాగా చూసుకుంటే, నన్ను నువ్వు మల్లెపూవు లాగా చూసుకుంటున్నావు. భర్త అంటే భరించు వాడు అనే అర్థం. కాని భార్య అంటేనే భరించేది అని నిరూపించావు.

## మళ్ళీ తెరపైకి!

'ఏ దిల్' 'ఖంజాల్' సినిమాల్లో నటించి, కొంత కాలం కనుమరుగైపోయిన దివ్యా ద్వివేది ఇప్పుడు మళ్ళీ తెరపైన కనిపించబోతోంది. అది కూడా అందరూ దూరంగా జరుగుతున్న గోవిందాతో కలిసి తన అదృష్టాన్ని పరీక్షించుకోనుందని బాలీవుడ్ బోగట్టా! మొదట్లో తీసిన రెండు సినిమాల తర్వాత మళ్ళీ కనిపించకపోవడంపైన రకరకాల ఊహాగానాలున్నాయి లెండి! అయితే 'వాటి సంగతి తీసి గట్టున పెట్టండి. ఇప్పుడు సినిమాలో కనిపించబోయే నా పట్టు చూడండి' అని చెబుతోందీ గుమ్మ.

## మరో 'సెక్స్‌బాంబ్'!

'తుమ్' సినిమాలోని శృంగార సన్నివేశాల్లో మనీషా కొయిరాలా, నెతన్యాసింగ్‌తో పాటు మరో మోడల్ కూడా మనకు దర్శనమివ్వబోతోంది. స్టేఫ్రీ, కెల్వినేటర్ రిఫ్రిజిరేటర్, వీడియోకాన్ ప్రకటనల్లో కనిపించే చిన్నది దీప్తి దర్యానాని ఈ సినిమాలో మనీషా కొయిరాలా కూతురిగా నటిస్తోంది. ఇప్పటికే రెండు మ్యూజిక్ ఆల్బమ్స్‌లో నటించిన ఈ అమ్మడికి భరతనాట్యం కూడా వచ్చుట! 'మరి వచ్చిందే తడవుగా గరమ్ గరమ్ సన్నివేశాల్లో కనిపిస్తున్నావు. ముందు ముందు ఇబ్బంది పడతావేమో?' అన్న సందేహం వెలిబుచ్చితే "అలా ఎందుకనుకోవాలి? ఇలా చేయడం వల్ల నేను బాలీవుడ్ బాంబునవుతానని కూడా చెప్పుకోవచ్చుగా!" అంటూ కొంచెం హాటుగానే చెప్పింది.

